నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

మంగళవారం 5 డిసెంబర్ 2023
TUESDAY, DECEMBER 5, 2023
SANGAREDDY
పేజీలు
PAGES : 8



# మెదక్ గడ్డ.. గులాబీ అడ్డ

## పట్టు నిలుపుకొన్న బీఆర్ఎస్



దుబ్బాక: విజయోత్సవ ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి




- ఉమ్మడి జిల్లాలో పది స్థానాలకు ఏడు చోట్ల ఘన విజయం
- మూడు స్థానాలకే పరిమితమైన కాంగ్రెస్
- 2014లో 9, 2018లో 9 స్థానాలు కైవసం
- 2023లో ఏడు స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయకేతనం
- ఎన్నికలు ఏవైనా బీఆర్ఎస్ వెంటే అంటున్న జనం

మధ్యపేజీల్లో..

**ఉమ్మడి మెదక్ జిల్లా ఉద్యమాలకు పురిటిగడ్డ..** బీఆర్ఎస్‌కు కంచుకోట అని మరోసారి నిరూపించింది. ఆదివారం విడుదలైన అసెంబ్లీ ఫలితాల్లో బీఆర్ఎస్ సత్తా చాటింది. జిల్లాలో పది శాసనసభ స్థానాలకు ఏడు చోట్ల ఘనవిజయం సాధించింది. రాష్ట్రమంతా కాంగ్రెస్ గాలి వీచినా ఇక్కడ మాత్రం ఆ హవా పని చేయలేదు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా కావడంతో ప్రాధాన్యత సంతరించుకున్నది. తెలంగాణ వచ్చిన తర్వాత (2014, 2018లో) జరిగిన శాసనసభ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ ఆధిక్యతను కనబర్చింది. ఉమ్మడి జిల్లాలో 10 శాసనసభ స్థానాలకు (2014లో) 8 స్థానాలను బీఆర్ఎస్ గెలుచుకోగా, జహీరాబాద్, నారాయణఖేడ్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకున్నది. 2018 ఫలితాల్లో 10 శాసనసభ స్థానాలకు తొమ్మిది చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. సంగారెడ్డిలో మాత్రమే కాంగ్రెస్ గెలిచింది. తాజాగా జరిగిన 2023 శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఏడు స్థానాలు గెలుపొందగా కాంగ్రెస్ మూడు చోట్ల విజయం సాధించింది. ఎన్నికలు ఏవైనా అది బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెంటే అని ఇక్కడి ప్రజలు నిరూపించారు.

- సిద్దిపేట, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



## అధినేత ఆశీస్సులు..

ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా గెలిచిన హరీశ్‌రావు, సునీతాలక్ష్మారెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి చింతా ప్రభాకర్, కొనింటి మాణిక్‌రావు గులాబీ అధినేత ఆశీస్సులు తీసుకున్నారు. సోమవారం ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో వీరంతా కేసీఆర్‌ను కలిశారు. ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించి తమ విజయానికి కృషిచేసిందుకు కేసీఆర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

-నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, డిసెంబర్ 4

## పదేండ్లలో వందేండ్ల అభివృద్ధి

3

- రైతాంగానికి వెన్నుదన్నుగా కేసీఆర్
- ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతాం
- బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్‌దే
- గజ్వేల్‌లో ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

## హ్యాట్రిక్ మిస్..!

- మెదక్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఏ పార్టీకి హ్యాట్రిక్ దక్కలే..!
- 30 ఏండ్ల తర్వాత మెతుకు సీమలో కాంగ్రెస్ జెండా
- 1989 తర్వాత 2023లో కాంగ్రెస్ గెలుపు
- 1989లో నారాయణరెడ్డి.. 2023లో మైనంపల్లి రోహిత్ విజయం
- 17 సార్లు ఎన్నికలు.. ఏ పార్టీకి హ్యాట్రిక్ రాలేదు...

మధ్యపేజీల్లో..



**మెతుకు సీమలో** ఇప్పటి వరకు ఏ పార్టీ అభ్యర్థి కూడా హ్యాట్రిక్ గెలుపు సాధించలేదు. ఈ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఏ పార్టీ అయినా వరుసగా రెండుసార్లు మాత్రమే గెలిచింది. మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టలేదు. మెదక్ నియోజకవర్గం 1952లో ఆవిర్భవించింది. ఇప్పటివరకు అసెంబ్లీకి 16సార్లు ఎన్నికలు జరిగాయి. ఆరు సార్లు (టీడీపీ), ఐదుసార్లు (కాంగ్రెస్), రెండు సార్లు (బీఆర్ఎస్) పార్టీలకు చెందిన వారు ప్రాతినిధ్యం వహించారు. జనతా పార్టీ, సీపీఐ, స్వతంత్ర అభ్యర్థులు ఒక్కోసారి గెలుపొందారు. 30 ఏండ్ల తర్వాత మళ్లీ కాంగ్రెస్ అభ్యర్థి ఇక్కడ గెలుపొందారు. 1989లో కాంగ్రెస్ నుంచి నారాయణరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులు ఎవరూ గెలుపొందలేదు. సుమారు 34 ఏండ్ల తర్వాత మళ్లీ 2023లో కాంగ్రెస్‌కు చెందిన మైనంపల్లి రోహిత్ గెలుపొందారు.

- మెదక్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ)

## అధైర్య పడొద్దు

- ప్రజాతీర్పును శిరసా వహిస్తాం
- నా కోసం శ్రమించిన బీఆర్ఎస్ శ్రేణులకు కృతజ్ఞతలు
- బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

8




మెదక్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి